nirdhesham.com daily digital

# నిర్దేశం

మన దిశా నిర్దేశం

చీఫ్ ఎడిటర్ : యాటకర్ల మల్లేష్ | హైదరాబాద్ | మంగళవారం | 11-09-2023

## విజయభేరి సభను విజయవంతం చేయండి

**నిర్దేశం, నిజామాబాద్:**



సెప్టెంబర్ 17న జరిగే కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలని మానాల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహీర్ బీన్ హందాన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేశవ వేణుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 17న తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీతో పాటు ఎఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరవుతున్నారని, ఈ సభను విజయవంతం చేయవలసిందిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.

## చంద్ర బాబు స్కాం కేసులో తీర్పు చెప్పిన న్యాయమూర్తి హిమబిందు



## జీ20 శిఖరాగ్ర సదస్సులో తెలుగు ఐటీ కౌన్సిల్ పెవిలియన్



- టెక్నాలజీ ఫర్ గుడ్ అంశంతో ఢిల్లీ నోఓటల్‌లో ఏర్పాటు
- దుబాయ్, ఒమన్, ఆస్ట్రియా, అర్జెంటీనా, బ్రెజిల్, తదితర ప్రతినిధులతో సమావేశమైన సందీప్ మఖ్తల
- వచ్చే ఏడాది బ్రెజిల్‌లో జరిగే జీ20 సదస్సులోను సమావేశాల ఏర్పాటుకు నిర్ణయం

**నిర్దేశం, ఢిల్లీ :**

ప్రపంచ అగ్రదేశాల భాగస్వామ్యంతో నిర్వహించే జీ20 శిఖరాగ్ర సదస్సుకు భారతదేశం నాయకత్వం వహిస్తున్న సందర్భంగా దేశ రాజ ధాని ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమాల్లో వరల్డ్ తెలుగు ఐటీ కౌన్సిల్‌కు భాగస్వామ్యం దక్కింది. జీ20 శిఖరాగ్ర సదస్సుకు సమాంతరంగా టెక్నాల జీ ఫర్ గుడ్ థీం ద్వారా పెవిలియన్ ఏర్పాటు చేసి తెలుగు రాష్ట్రాల ఐటీ సత్తాను ఈ సందర్భంగా డబ్ల్యూటిఐటిసి చైర్మన్ సందీప్ మఖ్తల తెలియజేశారు. పెవిలియన్‌ను సందర్శించి దుబాయ్, ఒమన్, ఆస్ట్రియా, అర్జెంటీనా, బ్రెజిల్ ప్రతినిధులు ఈ సందర్భంగా చర్చలు జరిపారు. దీంతోపాటుగా వచ్చే ఏడాది బ్రెజిల్‌లో జరిగే జీ20 సదస్సులో పెవిలియన్ ఏర్పాటుకు ఆహ్వానం అందించారు. ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి (డబ్ల్యూటిఐటిసి) ఏర్పడిన కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఆహ్వానం దక్కడం పట్ల చైర్మన్ సందీప్ మఖ్తల సంతోషం వ్యక్తం చేశారు.



# అధికార పార్టీ అరాచకాలు

### నిజామాబాద్ జిల్లాలో ప్రశ్నిస్తే ప్రజలపై దాడులు.. నిలదీస్తే హత్యయత్నం కేసులు..

అడవిలో వెళుతుంటే ఏదో క్రూర మృగం దాడి చేయచ్చు.. కాలు కింద పడ్డ పాము కస్సుమని కాటెయ్యొచ్చు.. మీ చావు కోసం గుంట నక్కలు కాచుకుని ఉంటాయచ్చు.. ఆకాశంలో రాబందులు మీ శవాన్ని పీక్కు తినడానికి సిద్ధంగా ఉండచ్చు. ఔను.. అది అడవి.. ఇప్పుడు నిజామాబాద్ జిల్లాలో కూడా జరుగుతున్న ఆరాచకాలు ఇంచు మించు అలాగే ఉన్నాయి. ఎమ్మెల్యేనో.. మినిస్టర్ కో మీ మీద కోపం వస్తే పోలీసులు లోపలేసి చితుక బాదచ్చు.. అక్రమంగా కేసులు పెట్టి జైల్‌కు పంపొంచు.. ప్రభుత్వ భూములను అక్రమించుకున్నారని వార్తా కథనాలు ఇస్తే విలేకరులపై హత్యాయత్నం చేయచ్చు.. బరి తెగించి అధికార పార్టీ ప్రజాప్రతినిధులు పోలీసులు.. గూండాలతో దాడులు చేస్తున్నా ప్రశ్నించే వారే నిజామాబాద్ జిల్లాలో లేకుండా పోయారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధుల చర్యలు చూస్తుంటే ఇది ప్రజాస్వామ్యమా..? పొలిటికల్ స్వామ్యమా..?? అనే సందేహం వ్యక్తమవుతుంది. – నిర్దేశం, హైదరాబాద్

వివరాలు2లో..

- నిజాయితీగా వార్తా కథనాలు రాస్తే విలేకరులపై దాడులే..
- బాల్కొండ ప్రాంతంలో తండ్రీ కొడుకులపై గంజాయి కేసు వెనుక మంత్రి హస్తం..?
- ఆర్మూర్ ఎమ్మెల్యే కక్ష సాధింపు చర్యలతో ఆత్మహత్యాయత్నం చేసిన సర్పంచ్‌లు..
- బోధన్ ఎమ్మెల్యే ఫిర్యాదుతో ముగ్గురిపై హత్యయత్నం కేసులు.

## సిఐడి న్యాయవాదికి భద్రత పెంపు

సిఐడి తరపున వాధించిన న్యాయవాది సుధాకర్ రెడ్డికి 4+4 గన్ మ్యాన్‌లతో భద్రత ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం..



## సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరించాలి

సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసులు క్రమబద్ధీకరించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరాహార దీక్షలకు సంపూర్ణ మద్దతు ప్రకటంచారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శంతన్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం వెట్టి చాకిరీని ప్రోత్సహిస్తూ రెగ్యులరైజేషన్ సమస్యలు పరిష్కరించడం లేదని, తక్షణమే స్పందించి రెగ్యులర్ టైం స్కేల్ వర్తింపచేయాలని అన్నారు. – నిర్దేశం, నిజామాబాద్

నిర్దేశం
మన దిశా నిర్దేశం
హైదరాబాద్ | మంగళవారం | 11-09-2023

మన దిశా నిర్దేశం

మనిషి యొక్క గొప్పతనం ఆరడుగుల అందంలో కాదు ఆలోచించి మాట్లాడే “అరంగుళం నాలుక” మీద ఆధారపడి ఉంటుంది.

నీతులు చెప్పే లక్ష నాలుకల కంటే సాయం చేసే ఒక్క చేయి గొప్పది. జీవితంలో పదిమందిని బాధపెట్టి ఎదగడం గొప్ప కాదు. పది మంది బాధను తీర్చి ఎదగడమే గొప్ప..!!

# అధికార పార్టీ ఆరాచకాలు

### మంత్రి ప్రశాంత్ రెడ్డి ఇలాకలో..

**అన్నదమ్ములపై హత్యయత్నం కేసు.. కొడుకుపై గంగాయి కేసు**

బాల్కొండ ఎమ్మెల్యే, మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రశాంతంగా కనిపిస్తారు. కానీ.. అతని నియోజక వర్గంలో జరిగే సంఘటనలు రాయల సీమ రాజకీయాలను గుర్తు చేస్తుంటాయి. మంచి పనులు ఎన్నీ చేసినా.. ఒక తప్పు చేస్తే అది మనలను ఎప్పుడూ వెంటాడుతునే ఉంటుంది. ఇగో.. ఈ సంఘటన కూడా అలాంటిదే.. రాజకీయ కక్షలుంటే ప్రజాస్వామ్య పద్ధతిలో కొట్లాడాలి. జీవితాలతో ఆడుకుంటే వారు అవకాశం కోసం దెబ్బ తీయడానికి ప్రయత్నిస్తారు.

ముప్కాల్‌కు చెందిన అధికార పార్టీలో ఉన్న సంతోష్ రెడ్డి, దిలీప్ రెడ్డి అన్నదమ్ములపై బాల్కొండ పోలీసులు హత్యయత్నం కేసు పెట్టారు. ఆ తరువాత వారిని అరెస్టు చేస్తే నెల రోజులు జైల్‌కు పంపారు. ఆ తరువాత హైదరాబాద్‌లో బిటెక్ చదువుతున్న సంతోష్ రెడ్డి కుమారుడు సాయిరెడ్డి గంజాయి విక్రయిస్తున్నాడని బాల్కొండ పోలీసులు కేసు పెట్టారు. కోర్టులో న్యాయమూర్తి పోలీసులను మందలించి వెంటనే బెయిల్ ఇచ్చారు. అంతేగాక సాయిరెడ్డి గంజాయి కేసులో అతని తండ్రి సంతోష్ రెడ్డి, చిన్న నాన దిలీప్ రెడ్డిలకు సంబంధం ఉందని మరో కేసు పెట్టారు పోలీసులు. ఇప్పుడు ఆ కేసులో వీరు ముగ్గురు పరారీలో ఉన్నారని పోలీసులు రికార్డులో పేర్కొంటున్నారు. నిజానికి ఈ సంఘంటన మంత్రి ప్రశాంత్ రెడ్డికి మచ్చె. పోలీసులు అక్రమంగా కేసులు పెడితే మంత్రి మౌనంగా ఉన్నాడంటే అతని హస్తం ఉందనే టాక్ వినిపిస్తోంది.


సంతోష్ రెడ్డి, దిలీప్ రెడ్డి

### అక్రమ కేసులు పెట్టడానికి కారణం..?

సంతోష్ రెడ్డి, దిలీప్ రెడ్డిలకు ముప్కాల్ ఎంపీపీ శ్యామ్ పద్మ భర్త శ్యామ వెంకట్ రెడ్డితో పొలిటికల్‌గా విభేదాలు ఉన్నాయి. అయినా.. వీరంతా అధికార పార్టీలోనే ఉన్నారు. అక్రమ కేసులు పెట్టిన తరువాత సంతోష్ రెడ్డి బీజేపీలో చేరారు. సంతోష్ రెడ్డి, దిలీప్ రెడ్డిలు తనపై హత్యయత్నం చేశారని వెంకట్ రెడ్డి కేసు పెట్టారు. అంతే.. పోలీసులు నిజాయితీగా విచారణ చేయకుండా ఆ ఇద్దరిని అరెస్టు చేశారు. అన్నెం పున్నెం తెలియన సంతోష్ రెడ్డి కుమారుడు సాయిరెడ్డి (బిటెక్ స్టూడెంట్)పై పోలీసులు గంజాయి కేసు పెట్టడం ఈ సంఘటన సంచలనం సృష్టించింది. మంత్రి మాత్రం ఈ సంఘటనపై ఇప్పటికీ మౌనంగానే ఉన్నారు.

### మంత్రిని ప్రశ్నించినందుకు పోలీసు స్టేషన్ లో కార్యకర్తలే చితుకబాదారు..



మోర్తాడ్ మండలం పాలెం గ్రామానికి చెందిన ప్రవీణ్ రెడ్డి.. వ్యవసాయం చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తగా పని చేస్తారు. ఎనిమిది నెలల క్రితం తమ గ్రామానికి విచ్చేసిన మంత్రి ప్రశాంత్ రెడ్డిని ధర్మారా, పాలెం మధ్య బ్రిడ్జ్ పనులు పూర్తి చేయాలని కోరారు ప్రవీణ్ రెడ్డి. అంతే.. మంత్రికి కోపం వచ్చింది. ప్రజల సమక్షంలోనే ప్రవీణ్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు మంత్రి. మంత్రి మెప్పుకోసం పోలీసులు ప్రవీణ్ రెడ్డిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అక్కడ ముగ్గురు బీఆర్ఎస్ కార్యకర్తలు.. పోలీసులు ప్రవీణ్ రెడ్డిని చితుకబదారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి ఇలాకలో అటవీక న్యాయం కొనసాగుతుందని పైన పేర్కొన్న రెండు ఆంశాలు సరి పోతాయెమో..?

### ఆర్మూర్ ఎమ్మెల్యేను వెంటాడుతున్న తలారి సత్యం కేసు

ఆర్మూర్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో టిప్పర్ ఢీ కొనడంతో దళిత యువకుడు తలారి సత్యం, అతని స్నేహితుడు మంణించారు. వారిద్దరు మరణించడానికి ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కారణమని ప్రతిపక్షాలు, దళిత సంఘాలు ఉద్యమ బాట పట్టాయి. అయినా.. పోలీసులు విచారణ జరిపి ఎమ్మెల్యే ప్రమేయం లేదని తేల్చి చెప్పారు. అయినా.. ఆ సంఘటన ఇప్పటికీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిని వెంటాడుతునే ఉంది. మొదటిసారి జీవన్ రెడ్డి అసెంబ్లీకి పోటీ చేసినప్పుడు తలారి సత్యం అతనిపై కోర్టులో కేసు వేయడమే ఇద్దరి మధ్య వివాదం అయింది. అయితే.. టిప్పర్ ఢీకొని మరణించిన సంఘటన ఎమ్మెల్యే మెడ చుట్టూ తిరిగింది. ఆర్మూర్ బీజేపీ అభ్యర్థి రాకేష్ రెడ్డి మాత్రం ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై తలారి సత్యం హత్య కేసును పరోక్షంగా ప్రస్తావిస్తూ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గూండా రాజకీయాలను లేకుండా చేస్తానని హెచ్చరించారు.

### జడ్‌పి చైర్మన్, ఎమ్మెల్యే మధ్యన అధికార పార్టీ వారికీ అన్యాయమే..

ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డికి ప్రేమైనా.. పగైనా రెండు ఎక్కువే అనే టాక్ ఉంది. నిజామాబాద్ జడ్ పి చైర్మన్ విఠల్ రావు, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి రాజకీయ విభేదాలున్నాయి. మాక్లూర్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన బీజేపీ నాయకురాలు లావణ్య సర్పంచ్‌గా గెలిసింది. అధికార పార్టీలో చేరితే గ్రామాభివృద్ధి చేయవచ్చని విఠల్ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరింది సర్పంచ్ లావణ్య. గ్రామాభివృద్ధి చేసినా ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను అడ్డుకుంటున్నారని లావణ్య భర్త ప్రసాద్ గౌడ్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. అంతే.. ఎమ్మెల్యేకు కోపం వచ్చింది. ఆ బిల్లులు మంజూరు కాలేవు. పైగా తనపై హత్యయత్నం చేయడానికి ప్రసాద్ గౌడ్ తుపాకితో వచ్చాడని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తరువాత ప్రసాద్ గౌడ్ జిలెటిన్ స్మగ్లింగ్ చేస్తున్నారని పోలీసులు మరో కేసు పెట్టారు.

**సర్పంచ్ ఆత్మహత్యాయత్నం**



ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వేధింపులతో ఆత్మహత్యాయత్నం చేసింది సర్పంచ్ లావణ్య. గ్రామాభివృద్ధి చేసినా బిల్లులను ప్రభుత్వం నుంచి రాకుండా ఎమ్మెల్యే అడ్డుకుంటున్నందుకు తాను ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నట్లు మీడియాకు తెలిపింది లావణ్య.

**నందిపేట్ సర్పంచ్ కూడా..**

నందిపేట్ సర్పంచ్ వాణి కూడా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి బాధితురాలే. ఆమె బిల్లులను కూడా ప్రభుత్వం మంజూరు చేయడం లేదు. ఇటీవల ఆమె కలెక్టరేట్ వద్ద పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. పోలీసులు సకాలంలో స్పందించి ఆమెను రక్షించారు.

### విలేకరులకూ భయమే..

ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అంటే ఆర్మూర్, మాక్లూర్, నందిపేట్ మండల విలేకరులకూ భయమే.. అతనికి వ్యతిరేకంగా వార్తా కథనాలు ఇస్తే ఉద్యోగం ఊడుతుందనే టాక్ ఉంది. ఈనాడు కావచ్చు.. నమస్తే తెలంగాణ కావచ్చు.. ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు కావచ్చు. ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి వ్యతిరేంగా వార్తా కథనాలు రాయాలంటే భయపడుతుంటారనేది టాక్. ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆశీస్సులు లేకుండా విలేకరిగా పని చేయలేమని ఆ ప్రాంతంలో టాక్ ఉంది.

**సాక్షి రిపోర్టర్‌పై హత్యాయత్నం..**

మాక్లూర్ సాక్షి రిపోర్టర్ పోశెట్టి నిజాలను నిర్భయంగా రాస్తాడు. కల్లడ గ్రామంలో దళితులకు చెందిన 100 ఎకరాలు ల్యాండ్‌ను అక్రమించుకున్నారని వార్తా కథనం ఇచ్చాడు అతను. అంతే.. ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అనుచరుల నుంచి ఫోన్ కాల్ బెదిరింపు వచ్చింది. అలాగే కల్లడ సింగిల్ విండో చైర్ పర్సన్ గోపు లక్ష్మీ కుమారుడు రంజిత్ విండో నిధులను దుర్వినియోగం చేస్తున్నాడని మరో వార్త రాశాడు పోశెట్టి. అయితే.. ఎనిమిది నెలల క్రితం బైక్ పై వెళుతున్న పోశెట్టిపై రాడులతో నలుగురు దాడి చేశారు. ఈ దాడి వెనుక ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పాత్ర ఉందని అప్పట్లో జర్నలిస్ట్ సంఘాలు ఆరోపణ చేశాయి. విచారణ చేసిన పోలీసులు బీఆర్ఎస్ నాయకులు రంజిత్‌తో పాటు అతని స్నేహితుడు మహేందర్ (లక్కంపల్లి)లను అరెస్టు చేశారు.

### బోధన్ లోనూ ఆరాచకమే...

బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ తన అనుచరులపైనే హత్యయత్నం కేసు పెట్టి జైల్ కు పంపించాడు. బోధన్‌లో పర్యటిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే షకీల్‌ను ఎంఐఎంకు చెందిన ఇద్దరు కౌన్సిలర్లు సమస్యలపై నిలదీశారు. వీరిద్దరు నిలదీయడం వెనుక బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ పద్మ భర్త శరత్ రెడ్డి (కౌన్సిలర్) హస్తం ఉందని భావించిన ఎమ్మెల్యే షకీల్ ఆ ముగ్గురు తనపై హత్యాయత్నం చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతే.. ఇద్దరు ఎంఐఎం కౌన్సిలరులను అరెస్టు చేసి జైల్‌కు పంపారు పోలీసులు. ఈ సందర్భంగా ఎంఐఎం ప్రెసిడెంట్ అసదుద్దీన్ ఓవైసీ స్వయంగా బోధన్ విచ్చేసి తమ కౌన్సిలర్‌లను పరమర్శించారు. ఎమ్మెల్యే షకీల్ అరాచకాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఆయన.

నిజామాబాద్ జిల్లాలో అధికార బీఆర్ఎస్ చేసిన ఆరాచకాలకు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని బాధితులు హెచ్చరిస్తున్నారు.

**- నిర్దేశం, హైదరాబాద్ :**

# నక్సలైట్ల ఇలాకలో అమాయకులను హత్యలు చేసిన నరహంతకుడు నారా చంద్రబాబు నాయుడు

### బాబు @ ఖైదీ నంబర్ 7691

న్యాయ వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకొని దశాబ్దాల పాటు ఆధిపత్యాన్ని ప్రదర్శించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్ట్ అవడం సాధారణ విషయం కాదు. ఎందుకంటే స్థానిక న్యాయస్థానాల నుంచి దేశ అత్యున్నత న్యాయస్థానం దాకా తన వాళ్ళను చొప్పించేసుకుని బలంగా ఉన్నాడు. ఎంతటి వాళ్ళైనా మేనేజ్ చేసే శక్తియు క్తులు ఉన్న వ్యక్తి కావడం వల్లే అందరూ బాబు అరెస్ట్ అసాధ్యం అనుకున్నారు. అరెస్ట్ అయినా జైలుకు వెళ్లడం అసాధ్యం అని, రిమాండ్ పిటీషన్ తిరస్కరిస్తారని.. జగన్ సర్కార్‌కు దిమ్మతిరిగే షాక్ తగులుతుందని విశ్లేషణలు చేశారు. అందరి ఊహలు తలకిందులయ్యాయి. 14 రోజుల రిమాండ్ అనే తీర్పు వెలువడటంతో చంద్రబాబుకు బెయిల్ కాదు జైలు తేలిపోయింది.

చట్టం తన పని తాను చేసుకుపోతుంది అన్నట్టు జగన్ సర్కార్ చంద్రబాబు అక్రమాలపై తొలి రోజు నుంచే తవ్వడం మొదలుపెట్టింది. చురుకైన అధికారులకు బాధ్యతలు అప్పగించింది. పక్కా ఆధారాలు సేకరించి స్కెచ్ వేశారు. ఇంకేముంది చంద్రబాబు చక్రబందంలో చిక్కుకున్నాడు.

బడా వకీళ్లని తీసుకువచ్చి ఎంత ఆర్భాటం చేసినా ఇరు పక్షాల వాదనలు విన్న మహిళా న్యాయమూర్తి ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా తీర్పును వెలువరించి న్యాయ వ్యవస్థపై నమ్మకం పెంచిందని భావించాలి.

**నారా చంద్రబాబు నాయుడు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పాలన చేసిన కాలంలో జరిగిన ఎన్ కౌంటర్లను అభ్యుదయ వాదులు గుర్తు చేసుకుంటున్నారు. నరహంతకుడుగా అవతార మెత్తి నక్సలైట్ల పేరుతో అమాయకులను హత్యలు చేసిన సంఘటనకు బాధ్యుడవ్ అంటూ పలువురు బాబును నిలదీస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో విలేకరులుగా పని చేసిన చాలా మందికి ఎన్ కౌంటర్‌లు అంటే ఏమిటో ప్రత్యక్షంగా చూశారు. అమాయ కులను పట్టుక పోయి ఎన్‌కౌంటర్ పేరిట హత్యలు చేస్తే ప్రభుత్వం పోలీసు అధికారులకు ప్రమోషన్ ఇచ్చింది. అయితే.. నారా చంద్రబాబు నాయుడు జైల్ కు వెళ్లడంపై సీనియర్ జర్నలిస్ట్ వేణుగోపాల్ చారి తన అభిప్రాయాన్ని సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇదే..**



చంద్రబాబు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో ఏళ్ల తరబడిగా తెలంగాణ పల్లెలు చిగురుటాకులా వనికిపోయేవి. తెలవారకముందే ఖాకీ బూట్ల చప్పుళ్ళు పల్లెల్ని వణికించేవి.

నూనూగు మీసాల నవ యువకులను అన్నలతో సంబంధాలంటూ పట్టుకెళ్ళి చిత్రహింసలకు గురి చేసి చంపి ఎన్కౌంటర్ కథలు అల్లిన రోజుల్ని తెలంగాణ సమాజం మరిచిపోదు.

నాకు తెలిసి పశువులు మేపుతున్న గుర్జాల నర్సింలు అనే పద్దెనిమిది ఏళ్ల యువకుడు రోడ్డు పక్కన పశువులు మేపుతుంటే కాల్చిచంపి ఎన్కౌంటర్ కథ అల్లిన సంఘటన నా కళ్ళెదుట తిరుగుతూనే ఉంది.

ఆ యువకుడు అజ్ఞాత నక్సలైట్ కాదు. పొద్దున లేస్తే పశువులను మేతకు తీసుకువెళ్ళి సాయంత్రానికి ఇంటికి చేరే పశువుల కాపరి. నిజంగా నక్సలైట్లతో సంబంధాలు ఉంటే పట్టుకెళ్ళి కేసులు పెట్టి జైలుకు పంపొచ్చు.

కానీ.. ఎన్కౌంటర్‌లు చేస్తే యాగ్జిలరీ ప్రమోషన్ల ఆశాజూపి మన కళ్ళతో మనలనే పొడిపించిన ఘనత చంద్రబాబుది.

తెలంగాణ అనే పదం ఉచ్చరించడమే నేరంగా చూసిన రోజుల్లో బెల్లి లలిత నీళ్ళ గోస మీద గళమెత్తి తెలంగాణ అంతటా తిరిగితే సహించని చంద్రబాబు సర్కార్ నరహంతక నయీం ముఠాతో ముక్కలు ముక్కలుగా నరికి చంపించిన విషయాన్ని తెలంగాణ ప్రజలు మరిచిపోరు.

ఎందరో పౌరహక్కుల నేతలు, ప్రజాస్వామిక వాదులనీ నల్లదండు ముఠాలు, బ్లాక్ టైగర్స్, గ్రీన్ టైగర్స్ పేరుతో ప్రాణాలు తీసిన చరిత్ర అందరి కళ్ళ ముందు కదలాడుతూనే ఉంది. 73 ఏళ్ల వయసులో జైలుకు పంపుతారా అంటూ కొందరు పెడుతున్న గగ్గోలు చూస్తుంటే నేరం చేయని ఎందరో మేధావులు నల్ల చట్టాలతో ఏళ్ల తరబడి జైళ్ళలో మగ్గుతున్నారు. ఎనబై ఏళ్లు దాటిన వాళ్ళు, తొంబై శాతం వైకల్యం ఉన్నవాళ్లు చేయని నేరానికి శిక్ష అనుభవిస్తున్నపుడు బాబు జైలుకు వెళ్లడం నేరమేమి కాదు ! ఇంకా ఎన్ని కుంభకోణాలు వెలికి తీస్తారో.. ఇంకెంతమంది జైలుకు వెళతారో వేచిచూడాలి !!

**- వేణుగోపాల్ చారి, జర్నలిస్ట్**